# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906,తేది.17-09-2001 )

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్,

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500 027. సెల్. 9440064440


సర్క్యులర్ నెం.14/2022 తేది.06 11-2022

**డియర్ కామ్రేడ్స్,**

## 9వ మెంబర్‌షిప్ వెరిఫికేషన్‌లో కార్మికుల తీర్పును గౌరవిద్దాం

బి.ఎస్.ఎన్.ఎల్. లో గుర్తింపు యూనియన్ ఎన్నికలు ముగిసినవి. 31 సర్కిల్‌లలో ఈ ఎన్నికలు జరిగినవి. మొత్తం ఓటర్లు 31,490. దీనిలో 29959 ఓట్లు పోలైనవి. 496 ఓట్లు చెల్లలేదు. 14-10-2022 న ఫలితాలు వచ్చాయి. దానిలో ఎన్.ఎఫ్.టి.ఇ.కి 11,201 (35.57%) ఓట్లు రాగా ఎంప్లాయీస్ యూనియన్‌కు 15,311 (48.62%) ఓట్లు వచ్చినవి. బి.టి.ఇ.యు. కు 1,634 (5.19%) ఓట్లు వచ్చినవి. అదే విధంగా ఎఫ్.ఎన్.టి.ఒ.కు 573 (1.82%) ఓట్లు వచ్చినవి. ఈ ఎన్నికలలో 14 యూనియన్‌లు పోటీ పడ్డారు. దేశం మొత్తములో మనము (11) సర్కిల్స్‌లలో గెలిచాము. అవి (1) జెమ్ము & కాశ్మీర్ (2) బీహార్ (3) చెన్నై (4) తమిళనాడు (5) జార్కండ్, (6) ఉత్తరా ఖండ్ (7) ఆంధ్రప్రదేశ్, (8) యు.పి. (ఈస్ట్), (9) యు.పి. (వెస్ట్) (10) ఎన్.టి.ఆర్. ఎన్.డి. (11) హర్యానా మనకు వచ్చిన ఓట్ల దామాషాలో కౌన్సిల్‌లో (6) సీట్లు వచ్చినవి. ఇ.యు.కు (8) సీట్లు వచ్చినవి. ఎన్.ఎఫ్.టి.ఇ. బి.ఎస్.ఎన్.ఎల్. లో 2వ గుర్తింపు యూనియన్‌గా కొనసాగుతుంది. మనకు గుర్తింపు 17-10-2022 నుండి 16-10-2025 వరకు యుంటుంది. ఎన్నికలు దేశం మొత్తంలో సజావుగా జరిగినవి. సహకరించిన వారందరికి విప్లవాభివందనములు.

ఇక మన రాష్ట్రానికి వస్తే మొత్తం ఓట్లు 1391 అందులో 18 ఓట్లు చెల్లలేదు. ఎన్.ఎఫ్.టి.ఇ.కి 570 (40.9%) ఓట్లు రాగా ఇ.యు.కు 619 (44.5%) ఓట్లు వచ్చినవి. బి.టి.ఇ.కు 84 (6.0%), ఎఫ్.ఎన్.టి.ఒ.కు 23 (1.6%) ఓట్లు వచ్చినవి. మనము (6) జిల్లాలో గెలిచాము (1) ఆదిలాబాద్ (2) నిజామాబాద్ (3) సంగారెడ్డి (4) హెచ్.టి.డి) (5) సర్కిల్ ఆఫీసు (6) మహబూబ్‌నగర్ ఈ ఎన్నికలలో ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేశారు. వారికి ధన్యవాదములు ప్రత్యేకించి వరంగల్‌లో (21) ఓట్లు రావడము విశేషము. కా॥ రామారావు జిల్లా కార్యదర్శి గారు అభినందనీయుడు. సర్కిల్ ఆఫీసులో గెలవడం ఇదే మొదటి సారి. కా॥ గీత, జిల్లా కార్యదర్శి మరియు వారి మిత్ర బృందానికి అభినందనలు. ముఖ్యంగా మన సర్కిల్ అధ్యక్షురాలైన కా॥ సునీత గారు చేసిన కృషికి కృతజ్ఞతలు. పనికి రాని వారు బాధ్యత లేనివారు ఎన్ని రకాలుగా మాట్లాడినా ధైర్యంగా ముందుకు నడిచారు మరియు అందరి మన్ననలను పొందారు. గర్వపడవలసిన విషయం ఈ ఎన్నికలలో సహకరించిన కామ్రేడ్లకు, బ్రాంచి, జిల్లా మరియు సర్కిల్ కార్యవర్గ సభ్యులకు వందనములు.

2. లోకల్ కౌన్సిల్‌లు బి.ఎ. కాన్సెప్ట్‌లో జరుగును. కావున రెండు జిల్లాల వారు కలిసి (6) నామినేషనులు ఇవ్వాలి. మెజార్టీ కౌన్సిల్ మెంబర్లుగా వర్కింగ్ ఉద్యోగులను నియమించాలని జిల్లా కార్యదర్శులకు విజ్ఞప్తి

3. ప్రస్తుతము మనకున్న ముఖ్య సమస్యలు (1) ఆన్‌లైన్ అటెండెన్స్ (2) 3వ వేజ్ రివిజన్ (3) సి.జి.ఎ.పై బ్యాన్ ఎత్తివేయించుట (4) బదిలీలలో నున్న అసమానతలు తొలగించుట (5) టి.టి. మొదలగు పరీక్షలు జరిపించుట (6) బి.ఎస్.ఎన్.ఎల్.లో చేరిన వారికి 30% సూపర్ అనివేషన్ సాధించుట (7) క్రొత్త ప్రమోషన్ పాలసీ తెచ్చుట (8) స్టాగ్నేషన్ సమస్యల పరిష్కరింపచేయుట (9) మిగిలియున్న క్యాజువల్ మజ్దూర్లను రెగ్యులర్ చేయించుట. వీటిని ఒకటి ఒకటిగా సాధించాలంటే మనకున్న బలం చాలదు. అందరిని కూడగట్టుకొని పోరాడాల్సిన అవసరము ఎంతైనా యున్నది. ఎన్నికల సమయములో ఒకరిని ఒకరము చాలా విమర్శించుకున్నాము. కొన్న సందర్భాలలో మహిళ కార్మికులను, నాయకులను కించపరిచే విధంగా మాట్లాడిన వారున్నారు. వారి విజ్ఞతకే వదిలివేద్దాం.

కావున ఇక వాటికి ఫుల్ స్టాప్ పెట్టి కంపెనీ బాగోగులకు ఏం చేయాలి? సమస్యలు పరిష్కరించుటకు తక్షణకర్తవ్యం ఏమిటి? ఇది మనందరి ముందున్న అసలు సమస్య. కౌన్సిల్లు నిర్విఘ్నంగా జరుగుతే కొన్నింటికి పరిష్కార మేర్పడుతుంది. లేనిచో ఇదే పరస్థితి కొనసాగే ప్రమాదముంది, గుర్తించాలి.

మీరందరు మీ జిల్లాలలో శక్తివంచన లేకుండా కృషి చేశారు. పలితం మన చేతులో లేదు. ఓటరుకు నిర్ణయాధికారం యున్నది. మరువవద్దు మరోక సారి మీ కందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

2. 20-10-2022 న కరీంనగర్ జిల్లా కార్యవర్గము కా॥ సుగ్నాని (ఉపాధ్యక్షులు) గారి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి సర్కిల్ కార్యదర్శి మరియు సర్కిల్ అధ్యక్షులు కా॥ సునిత గారు, కా॥ మనోజ్ కుమార్ ఎ.సి.ఎస్., కా॥ పణిరాజా రావు, సర్కిల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరయు 30 మంది సభ్యులు హాజరైనారు. కా॥ సి.హెచ్. లింగాచారి గారు ఎన్నికలలో జరిగిన వివరాలు తెలియచేస్తు స్వంత కుటుంబము వారే మోసము చేశారని బాధపడ్డారు. సర్కిల్ కార్యదర్శి మరియు సర్కిల్ అధ్యక్షులు మాట్లాడుతు ఎన్నికలలో ఇది సహజమని దానికి చింతించాల్సిన పనిలేదు. ఓట్లు వేసిన వారు మన వారే వేయని వారు మనవారని భావించి సభ్యుల సమస్యలు పరిష్కరిస్తూ ధైర్యంగా సవాళ్ళను ఎదుర్కోవాలని చెప్పారు. జిల్లా యూనియన్ వారు కా॥ మనోజ్ కుమార్ మరియు కా॥ పద్మావతి గార్లను శాలువతో సత్కరించినారు. వారిరువురు జె.ఇ. నుండి టి.జె.టి.ఒ. గా పదోన్నతి పొందారు. జిల్లా కార్యదర్శి వందన సమర్పణతో సమావేశము ముగిసింది.

కామ్రేడ్, యూనియన్లకు గుర్తింపు జిల్లాల వరకు కార్పోరేట్ ఆఫీసు వారు ఇచ్చారు. కానీ అకామిడేషన్ విషయంలో బిజినెస్ ఏరియా వరకే పరిమితి చేశారు. దీనిని ఆల్ ఇండియా యూనియన్ సంబంధిత అధికారులతో చర్చలు జరుపుట మొదలు పెట్టింది. కావున దీనిపై అనవసరమైన అనుమానాలకు తావు ఇవ్వకూడదు. మరియు వేజ్ రివిజన్‌పై చర్చలు ప్రారంభించాలని మన యూనియన్ తీవ్రంగా చర్యలు తీసుకుంటున్నది, గుర్తించాలి. అదే విధంగా స్టాగ్నేషన్‌ను కూడా అధికారులతో చర్చించి కొలిక్కి తేవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేయుట మొదలు పెట్టింది. అదే విధంగా టి.టి. పరీక్ష గురించి సంబంధిత అధికారులతో చర్చలు జరుపుట మొదలు పెట్టింది. ముఖ్యంగా కారుణ్య నియామకాలపై ఉన్న అంక్షలు ఎత్తి వేయుటకు చర్యలు మొదలు పెట్టింది, గుర్తించాలి. మరియు బి.ఎస్.ఎన్.ఎల్.కు 4జి, 5జి సేవలను తేవడం కోసం మంత్రి గారితో మాట్లాడాలని కూడా ప్రయత్నం మొదలు పెట్టింది.

*విప్లవాభివందనములతో...*

(ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - లాంగ్ లివ్ బి.ఎస్.ఎన్.ఎల్.